# కామారెడ్డి జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీ

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

కామారెడ్డి జిల్లాలో ఐదుగురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు బీర్కూర్ ఎస్సై రాజశేఖర్ బదిలీ అయ్యారు ఆయన కామారెడ్డి అటాచ్ చేయగా బీర్కూరుకు మహేందర్ ఎస్సైగా వస్తున్నారు ఏం ప్రకాష్ బాన్సువాడ టౌన్ ఎస్ఐగా వికె రాములు బాన్సువాడ టౌన్ ఎస్ఐగా ఎం రాజయ్య కామారెడ్డి ఎస్ఐగా ఆర్ దత్తాత్రేయ గౌడ్ జీవనపల్లి ఎస్సైగా వీధులు అప్పగిస్తూ ఎస్పీ రాజేష్ చంద్ర ఉత్తర్వులు జారీ చేశారు

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం । 21 । సెప్టెంబరు । 2025 పేజీలు 5




# ఆర్థిక నేరాల్లో 42 % సొత్తు రికవరీ

4

## మద్నూర్ జాతీయ రహదారిపై దారి దోపిడీ

మద్నూర్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి

మద్నూర్ జాతీయ రహదారి 161 లో శనివారం గుర్తు తెలియని దుండగులు దారి దోపిడీకి పాల్పడి ఆరు నుండి ఏడు తులాల బంగారాన్ని అపారించుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎల్లా గౌడ్, అతని తల్లి సత్యమ్మ బైకుపై మద్నూర్ లోని వారి బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో మరో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బండి పై హెల్మెట్ ధరించుకొని ఆ బండిని వెంబడించి బండిని అడ్డుకొని కత్తితో దాడికి దిగారు. బంగారు ఆభరణాలు ఇస్తారా లేదా చస్తారని భయభ్రాంతులకు గురి చేసి దాడికి పాల్పడి మహిళ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపరించుకున్నారు. దారి దోపిడికి గురైన తల్లి కొడుకులు బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై విజయ్ కొండ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దారిదోపిడికి గురైన తల్లి కొడుకులు ప్రాణాపాయం లేకుండా క్షేమంగానే ఉన్నారని వారు భయభ్రాంతులతో ఆందోళన చెందుతున్నట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెల్లడించారు.



# బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో తయారు చేసి నెత్తిన పెట్టుకొని ఊరు నడిబొడ్డున చేరుకొని ఒక చోట వాటిని పేర్చారు. దాని చుట్టూ చేరిన మహిళలు, యువతులు ఆడిపాడారు. జిల్లా వ్యాప్తంగా సంబురాలు మిన్నంటాయి.



కథనాలు లోపలి పేజీల్లో

## ఉచిత వైద్య శిబిరం



రాజంపేట, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి).
రాజంపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చిన్నారులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ రాథోడ్ ప్రకాష్ (పీడియాట్రిషన్) పాల్గొని చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదనంగా ఆయుష్ వైద్యురాలు డాక్టర్ పద్మశ్రీ, సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, డి.ఇ.ఓ మల్లికార్జున్, ఏఎన్ఎంలు జ్యోతి, కవిత, చందబి, రజితతో పాటు ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



ఎల్లారెడ్డి సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ సంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు రంగు, రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటాపాటల్లో పాల్గొన్నారు.
అనంతరం బతుకమ్మలను ఎల్లారెడ్డి పట్టణ శివారులోని కుంటలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియదర్శిని, సంతోషి, సౌజన్య, అనిత, శిల్ప, ప్రిన్సిపాల్ గాంధీ, జహంగీర్, లక్ష్మణ్ సింగ్, రాజశేఖర్, విద్య రమణ, బలవంతరావు తదితరులు పాల్గొన్నారు.
గండిమసానిపేట్ పాఠశాలలో
పాఠశాలలకు సోమవారం నుంచి దసరా సెలవుల నేపథ్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంతోపాటు, మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యా యులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం గండిమాసనిపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు స్రవంతి, స్కావెంజర్స్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
ఎల్లారెడ్డి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మను కళాశాల ఆవరణలో ఉంచి ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను కళాశాల ఆవరణలోని నీటి కొలనులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, అధ్యాపకులు అరుణ్ కుమార్, గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్, మహిళా అధ్యాపకులు గోదావరి, రాణి, నాగనిక, స్వప్న, సంగీత తదితరులు పాల్గొన్నారు.
మల్లయ్యపల్లి పాఠశాలలో
మండలంలోని మల్లయ్యపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తలను ధరించి, రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాఠశాల మైదానంలో ఉంచి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఉపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గుప్పెడు బియ్యం'తో వరద బాధితులకు అండగా మహిళా సంఘాలు



రాజంపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి).
ఇటీవల వరదలతో నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలవడానికి మహిళా శక్తి ఆధ్వర్యంలో "గుప్పెడు బియ్యం" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలంలోని 20 గ్రామ సంఘాల పరిధిలో ఉన్న 584 స్వయం సహాయక సంఘాల మహిళలు ముందుకు వచ్చి మొత్తం 22 క్వింటాళ్ల పైచిలుకు బియ్యం సేకరించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ కార్యక్రమంలో పాల్గొని, నడిమి తండా మరియు ఎల్లాపూర్ తండాలకు చెందిన పది మంది బాధితులకు స్వయంగా బియ్యం సంచులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఐకమత్యం, సహకారం ఆదర్శనీయమని అన్నారు. "ఆపదలో మేమున్నాం" అనే భరోసాను కల్పించేలా మహిళలు ముందుకు వచ్చి చేసిన సేవ గొప్పదని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సాయం తో పాటు సమాజం నుండి లభించే సహకారం బాధిత కుటుంబాలకు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుందని తెలిపారు. మహిళా సంఘాలను స్ఫూర్తిగా తీసుకొని ఇతర సంఘాలు, దాతలు కూడా సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సహాయం అందించగలిగినందుకు సాటి మనుషులను ఆదుకున్న ఆనందం మాకు కలిగిందని మహిళా సంఘాల సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్ర నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఏపీఎం రాజారెడ్డి, సీసీలు, రాజంపేట మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి లత, కోశాధికారి లావణ్యతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20 జాతీయ రహదారి 161లో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..
నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన ఊరటి గంగారం ఎక్సెల్ పై నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వైపు వెళుతున్న క్రమంలో కల్లేరు మండలంలోని మాసన్ పల్లి సమీపంలోని పెట్రోల్ పంపులో పెట్రోల్ పోసుకొని వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై ఎక్సెల్ అదుపు తప్పి కింద పడ్డారు. ఈ ఘటనలో గంగారంకు గాయాలయ్యాయి. ఘటన స్థలానికి హైవే సిబ్బంది చేరుకొని హైవే అంబులెన్స్ లో పిట్లం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు హైవే సిబ్బంది తెలిపారు.

## శారదా శిశు మందిరంలో బతుకమ్మ సంబరాలు

రాజంపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేసి సంబరాల్లో అలరించారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరి నాథ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, సుశ్మిత, నవ్య, సోనిప్రియా, స్వప్న, స్నేహిత, సమీర, రేణుక, సుమలత, ప్రవళిక, సౌజన్య తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.






## వైద్య శిబిరం ఏర్పాటు



భిక్కనూరు, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)
భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి యమీమా ఆధ్వర్యంలో, శనివారం 'ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం' పేరుతో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల రుగ్మతలతో వచ్చిన 62 మంది రోగులను పరీక్షించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ, మరియు వైద్యాధికారులు దివ్య, అమిత,పూజ, ప్రశాంత్, మరియు ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి)
స్థానిక ఆర్కే డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హాజరయ్యారు. తెలంగాణ యూనివర్సిటీ సైన్స్ డీన్ ప్రొఫెసర్ సంపత్, సోషల్ సైన్స్ డీన్ రవీందర్, కళాశాల కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని డిగ్రీ, పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది వారి జీవితంలో ఎల్లకాలం గుర్తుంటుందని వారు మరింత ఉన్నత చదువులు చదివి , ఉన్నత స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ విడుదల చేసినటువంటి డిగ్రీ ఫలితాలలో ఉత్తమ గ్రేడ్స్ సాధించినటువంటి విద్యార్థులకు 5000 నగదుతో పాటు, పీజీ ఎంట్రన్స్ లో ఉత్తమ ర్యాంకులు సాధించినటువంటి విద్యార్థులను అభినందించి బహుమతులిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగరాజు ,కళాశాల చైర్మన్ భాస్కర్ రావు సర్, డీన్ నవీన్ కుమార్ , కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ , వైస్ ప్రిన్సిపాల్స్ ,విద్యార్థిని విద్యార్థులు , తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మాచారెడ్డి సొసైటీ చైర్మన్ కి సన్మానం



భిక్కనూరు, సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి)
భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి శనివారం మాచారెడ్డి సొసైటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బొంబోతుల స్వామి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ,శాలువాతో సత్కరించడం జరిగింది.నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన స్వామి గౌడ్ ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి మాట్లాడుతూ..ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న యూరియా, డి ఏ పి, పొటాషియం కొరత రాకుండా చూసి అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉండి రైతు శ్రేయస్సు కోసం పనిచేయాలని కోరారు.

## ఉల్లాస్



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం పరిధిలోని గ్రామాలలో ఇస్రోజీవాడి గర్గుల్ తిమ్మకపల్లి లింగాపూర్ చిన్న మల్లారెడ్డి పోతరాజుంపేట్ సారంపల్లి నరసన్న పల్లి కోటాలపల్లి నవభారత్ సాక్షరత కార్యక్రమం ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించారు కామారెడ్డి మండలంలో మొత్తం 100 మంది కార్యక్రమాన్ని మొదలుపెట్టారు దీని ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పట్టబద్ధులు ఇప్రాంత ఉద్యోగులు తదితర విద్యావంతులు సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛంద బోధకులుగా సామాజిక చైతన్య కేంద్రాలలో బోధిస్తారు స్వచ్ఛంగా బోధకులు మరియు అభ్యసనకులు అనుకూలమైన సమయంలో భోజనం జరుపబడును సామాజిక చైతన్య కేంద్రాలు అనగా ప్రభుత్వ ఇతర పాఠశాలలు పంచాయతీ కార్యాలయాలు కమ్యూనిటీ భవనాలు ఉన్నత విద్యా సంస్థలు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు అంగన్వాడి కేంద్రాలు స్థానిక సంస్కృతిక కేంద్రాలు లైబ్రరీలు వంటివి వల్లస్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంట టీచర్గా పాల్గొన్న విద్యార్థులకు విద్యా క్రెడిట్లను ప్రధానం చేయాలని మరియు ఎన్సీటీవీ అనుబంధ సంస్థలకు యు జి సి ద్వారా ఆదేశాలు జారీ చేయడమైనది లక్ష్యం పాఠశాల విద్య అవకాశం పొందని 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయబడును అవగాహనతో చదవడం రాయడం అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం మన కామారెడ్డి మండలంలోని మొత్తం ఈ కార్యక్రమానికి వంద మంది హాజరయ్యారు వీరికి త్వరలో బుక్స్ అందజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో మొదలుపెట్టిన విజయవంతంగా కార్యక్రమం ముగించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

### మండల వ్యవసాయ అధికారి రాజలింగం

గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని సర్వపూర్ గ్రామంలో శనివారం రోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజలింగం రైతులతో మాట్లాడారు.రైతులు పంటలో తేమను సమయానికి నియంత్రించాలని, వర్షాలు ఎక్కువగా పడిన సందర్భాల్లో తెగుళ్లు, వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆకుపచ్చ దోమలు, బాక్టీరియల్ బ్లైట్ వంటి సమస్యలు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు పంటను తరచుగా పరిశీలించాలని తెలిపారు.రైతులకు వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సలహాలను పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. అవసరమైన సమయంలో తగిన మోతాదులోనే మందులు వాడాలని, అధిక మోతాదులో వాడితే పంటకు నష్టం కలగవచ్చని రైతులకు హెచ్చరించారు.

# బ్యాంకు లింకేజి రుణ లక్ష్యం 36 కోట్లు

## -ఏపీయం రాంనారాయణ గౌడ్



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 36 కోట్ల 80లక్షల రుణాలు అందించడమే లక్ష్యంగా ఉందని ఏపీయం రాంనారాయణ గౌడ్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఆయా గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికే బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు అందిస్తున్నామని ఈ ఆర్థిక సంవత్సరంలో మండలంలో 683 సంఘాలకు గాను 36 కోట్ల 80 లక్ష్యంగా ఉందని ఇప్పటివరకు 140 సంఘాలకు 12 కోట్ల 97 లక్షల రూపాయలు అందించామని వారు తెలిపారు.నాగిరెడ్డిపేట్ మండలంలో మొత్తం 736 సంఘాలున్నాయని,సెప్టెంబర్ చివరికల్లా వికలాంగుల,కిశోర బాలికలు,వృధ్యాప్య సంఘాలను ఏర్పాటు చేస్తామని,స్త్రీనిధి రుణాలను త్వరిగతిన రికవరీ చేయాలనీ,మహిళా అక్షరాస్యత కోసం ఉల్లాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు బెస్త శాంతి ,సీసీలు నారాయణ,నజీర్,రమేష్,రషీద్,రవి,అకౌటెంట్ రాజు మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మహాదేవుని గుట్ట శివారులో అక్రమ మొరం తవ్వకాల పరిశీలన

గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని మహాదేవుని గుట్ట శివారు ప్రాంతంలో అక్రమంగా జరుగుతున్న మొరం తవ్వకాలపై అధికారులు దృష్టి సారించారు. సమాచారం అందుకున్న వెంటనే తహసీల్దార్ రేణుక చౌహన్ ఆదేశాల మేరకు డిటి లక్ష్మణ్, ఏఆర్ఐ చంద్రభాను, మండల సర్వేయర్ రాకేష్ రావు కలిసి మొరం తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ%-% అక్రమ తవ్వకాలను గుర్తించిన విషయాన్ని వెల్లడించారు. తహసీల్దార్ రేణుక చౌహన్ మాట్లాడుతూ.. "ఈ తవ్వకాలు భూంపల్లి శివారు పరిధిలో జరుగుతున్నాయి ఆమె తెలిపారు.

## ఘనంగా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గౌరారం గ్రామ ఎక్కకుంట తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు బతుకమ్మ పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో చిందులేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆటపాటలతో పాఠశాల ప్రాంగణాన్ని కళకళలాడేలా చేశారు. అనంతరం గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించి, పూల పండుగను సంరక్షించుకోవాలని సూచించారు.

## గౌరారం పాఠశాలలో

గాంధారి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గౌరారం కలాన్ గ్రామ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుంచే విద్యార్థులు సంప్రదాయ పూలతో బతుకమ్మలను అలంకరించి పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో సందడి చేశారు.తరువాత బతుకమ్మను గ్రామంలోని గుండంలో బావిలో వదిలారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజా, సరిత, పెంటయ్య, బాపూరావు, శశికాంత్ బాబు తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో




నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి):స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో లలిత కుమారి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు.ఈ సందర్భంగా పోచారం గ్రామంలోని పంచాయితీ రికార్డులను తనిఖీ చేసారు,అనంతరం గ్రామంలోని చేగూరి భూమయ్య ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న పశువులపాకను పరిశీలించారు. ఆత్మకూర్ గ్రామంలో పర్యటించి కొబ్బరి మొక్కల ప్లాంటేషన్ ను తనిఖీ చేశారు.ఎంపీడీఓ వెంట ఎంపీవో ప్రభాకర్ చారి,ఏపీవో సాయులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## ఎల్.ఎల్.బి. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20.
ఎల్.ఎల్.బి.విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడాలని అంతర్జాతీయ న్యాయవాది 'నెల్సన్ మండేలా అవార్డు' గ్రహీత డాక్టర్ కావేటి శ్రీనివాసరావు అన్నారు తెలంగాణ విశ్వవిద్యాలయ న్యాయ శాస్త్ర కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఎల్.ఎల్.బి విద్యార్థులు అంతర్జాతీయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తద్వారా విదేశాల్లో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని కావేటి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ యాదగిరి, న్యాయ శాస్త్ర కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రసన్న రాణి, డా.స్రవంతి, డా.జెల్లింగ్ ఎల్లోసా, ఐటి రంగ నిపుణుడు ఉత్తం, కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ నాగజ్యోతి పాల్గొన్నారు. డా. కావేటి శ్రీనివాసరావు చేసిన సేవల గురించి ఎల్.ఎల్.బి విద్యార్థి మొహమ్మద్ బుర్హానుద్దిన్ రాసి, చదివిన కవిత ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎల్.ఎల్.బి విద్యార్థులు అరుణ్ కుమార్, నారాయణ గౌడ్, క్రాంతి కుమార్, మహమ్మద్ ఇర్ఫాన్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



మద్నూర్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి
పోతంగల్ మంజీరా ప్రాంతం నుండి అక్రమ రవాణా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను శనివారం పట్టుకున్నట్లు ఆర్ ఐ సాయిబాబా తెలిపారు. సబ్ కలెక్టర్ కిరణ్ ఆదేశాల మేరకు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని సూచించారు. ఇలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న సిర్పూర్ గ్రామానికి చెందిన షేక్ ఇలీయాజ్ పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ ఓనర్ మరియు డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. తెలిపారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భిక్కనూరు, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) జిల్లాలోని పలు మండలాలలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సాప శివ రాములు ,మరియు ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి వినతి పత్రాన్ని సమర్పించారు.అందులో బీసీల 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని, బీసీల అభ్యున్నతికి అన్ని విధాలుగా సహకరించి, జిల్లాను మరింత ప్రగతి పథంలో నడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇస్సన్నపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగౌడ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 20 (ప్రజా జ్యోతి). సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి హాజరై సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నూతనంగా ప్రవేశించిన ఆరో తరగతి విద్యార్థులకు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు,పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రేషర్స్ డే లో విద్యార్థులు డ్యాన్సులతో హంగామా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి అధ్యాపకులు హేమలత సౌమిత్రి,రమేష్,సాయన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక నేరాల్లో 42% సొత్తు రికవరీ

### జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, “చేస్ న్ చేస్ న్ సాల్వ్” పోస్టర్ ఆవిష్కరణ.




కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ నేడు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, “చేస్ న్ క్యాచ్ న్ సాల్వ్” అనగా నేరస్తులను వెంబడించి, పట్టుకొని, పరిష్కరించడం అనే స్లోగన్‌తో కూడిన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) క్యాప్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం ఆస్తి సంబంధిత దొంగతనాలలో 46% నేరాలను ఛేదించి 42% సొత్తు రికవరీ చేసి తిరిగి భాధితులకు అందచేయగలిగాము. ఇలా ఆస్తి సంబంధిత నేరాల ఛేదనలో ప్రతి కేసును వేగంగా పరిష్కారమార్గం చూపే విధంగా మన సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) వారు చేస్ క్యాచ్ సాల్వ్ విధానాన్ని అనగా నేరస్తులు ఏమూలన దాగిఉన్న వారిని వెంబడించి, పట్టుకొని, కేసులు పరిష్కరించే విధంగా సీసీఎస్ వారి భాధ్యతయుత విధులు ప్రతిబింబించేలా క్యాప్షన్ తో జిల్లా లోగోతో కూడిన వాటిని ఆవిష్కరించుకోవడం జరిగినది. దొంగతనాల నివారణకు ప్రతిరోజూ నాఖ భంధి, పెట్రో లింగ్, బీట్ డ్యూటీలు తీవ్రతరం చేసి పకడ్బంధి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కామారెడ్డి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ద్వారా ఈ సంవత్సరములో అంతరాష్ట్ర గ్యాంగ్ నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచి మొత్తం 10 గ్యాంగ్ లను ఇప్పటివరకు పట్టుకోవడం జరిగింది. వీటిలో మహారాష్ట్ర-4, మధ్యప్రదేశ్-3, ఢిల్లీ, రాజస్థాన్ మరియు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఒక్కో గ్యాంగ్ ఉన్నది. ప్రజలకు దొంగలించిన సొత్తును తిరిగి బాధితులకు అందించడములో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. బాధ్యతాయుతముగా, చాకచక్యముగా విధులు నిర్వహించి 46% నేరాలను ఛేదించి 42% సొత్తు రికవరీ చేసినందులకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యస్.ఐ ఉస్మాన్ మరియు సిబ్బంది అంధరికి అభినందిస్తూ నగదు రివార్డులను అంధించడం జరిగినది. నేరాల నివారణలో ప్రజల వైపు నుండి సహకారం అవసరమని ఎలాంటి అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉన్న, అసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్న వెంటనే సంభందిత పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెలిపినారు. జిల్లా పోలీస్ వ్యవస్థ క్రమశిక్షణ మరియు నిబద్ధతతో ప్రజలకు సేవలు అంధించదములో ఎల్లప్పుడూ ముందుంటుంది అని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి ఐపి ఎస్, యెల్లారెడ్డి డిఎస్పి ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పోలీసు సిబ్భంది పాల్గొన్నారు.

## కిడ్స్ పార్క్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు




నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 20(ప్రజా జ్యోతి)
సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ పాఠశాలలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతానికి బతుకమ్మ పండుగకు ఉన్న ప్రత్యేకతను వివరించారు. ఈ పండుగలో ఆడబిడ్డలు తమ పుట్టింటికి చేరి తీరక్క పువ్వులను పేర్చి బతుకమ్మను ఆడిపాడుతూ గంగమ్మ ఓడికి సాగనంపుతారని చెప్పారు. ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రతి సంవత్సరం స్కూల్లో ఈ వేడుకలను సంప్రదాయబద్ధంగానిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సయ్యద్ ఆసిఫ్, బోధనా సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు.

### డిచ్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయ బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం రంగులమయమై, విద్యార్థులు పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలను మరింత అలరించారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం గంగలక్ష్మి, జున్ను శ్రీనివాస్, రాకేష్, రాజేంద్రప్రసాద్, ప్రదీప్, కృష్ణవేణి, శృతి, సరస్వతి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

### సిరికొండ తెలంగాణ ఆదర్శ పాఠశా, కళాశాలలో

సిరికొండ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో బతుకమ్మ సంబరాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను చాటాయి. విద్యార్థినిలు,అందమైన బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో ఆనందంగా ఆడారు. పల్లెల్లో విరబూసిన తంగేడు,బీర గుమ్మడి,బంతిపూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా



ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనం అని తెలిపారు. తెలంగాణ జీవనానికి నిలువెత్తు సాక్ష్యం అని అన్నారు. ప్రకృతిలో సేకరించిన పూలను తిరిగి ప్రకృతికి సమర్పించడం బతుకమ్మ వైశిష్ఠానికి నిదర్శనం అని అన్నారు. బతుకమ్మ అందరికీ మంచి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి అధ్యాపకులు హేమలత, రమేష్,సాయన్న,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరా



ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 20

ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మాన్ పల్లి గ్రామములో వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు భారీ పోలీసుల బందోబస్తు పెట్టి రైతులకు యూరియాని పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కావలసినంత యూరియా అందించడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు,వేసిన పంట ఓ పక్క అకాల వర్షాలతో నాశనం అవుతుంటే మరోపక్క వరి పంట సాగు కోసం అవసరం ఉన్న యూరియాని అందించలేని ప్రభుత్వం పోలీసుల బందోబస్తు పెట్టి ఒక రైతుకు ఒక సంచి మాత్రమే ఇవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని రైతులు వాపోయారు.రైతులకు కావలసిన యూరియా ప్రభుత్వం అందించడం లేదు కానీ బయట అక్రమంగా దొంగతనంగా అధిక రేట్లకు విక్రయిస్తునారు. ఇది ఎలా సాధ్యం? అధికారుల నిర్లక్ష్యమా లేకపోతే రైతుల పట్ల కక్షన అని రైతులు మండి పడుతున్నారు. ప్రతిసారి వారానికి ఒకసారి 250 బస్తాల యూరియా సొసైటీ కార్యాలయానికి తెచ్చి ఎంత మంది రైతులకు విక్రయిస్తారు ఒక వారం యూరియా అందని రైతులకు డబ్బులు కట్టి టోకెన్ నెంబర్లు ఇచ్చి యూరియా వచ్చిన తర్వాత వారికి యూరియా ఒక బస్తా చొప్పున రైతుకు ఇస్తున్నారు ఇలా జరగడానికి కారణం ఎవరు అని రైతులు గుసగుసలాడుతున్నారు. లోకల్ ఫర్టిలైజర్ షాపులకు సరఫరా ఐతున్నట్లు రైతులు వాపోతున్నారు. రైతులు కొందామన్నా యూరియా దొరకని పరిస్థితి. బ్లాక్ లో కొంటే 500 నుంచి 600 ఉంటున్నారు.

# ప్రశాంత వాతావరణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి




రెంజల్, సెప్టెంబర్ 20( ప్రజాజ్యోతి ) :

దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన ఎసిపి శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రెంజల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండప నిర్వహకులకు తెలియజేశారు. దుర్గామాత నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమర్జన శోభ యాత్రలో అధిక సౌండ్ గల డీజే లను పెట్టకూడదని శాంతియుతంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు స్థానిక ఎస్సై చంద్రమోహన్, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు.

రెంజల్, సెప్టెంబర్ 20 ( ప్రజాజ్యోతి ):

రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల పాఠశాలలో శనివారం రోజున ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి ఆట పాటల నడుమ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. మహిళ అధ్యాపకులు కూడా విద్యార్థులతో కలిసి బతుకమ్మ చుట్టు కోలాటాలు ఆడుతూ, పాటలు పాడుతూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావి తరాల విద్యార్థులు సైతం కొనసాగే విధంగా బతుకమ్మ పండగ విశిష్టతను వివరించారు. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గంగారం, పరుశురాం, శ్రీకర్,పద్మాలత, జ్యోతి, సంధ్యశ్రీ,విజయ తదితరులు పాల్గొన్నారు



## బతుకమ్మ సంబరాలు

రాజంపేట సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి). బతుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చే పండుగ మాత్రమే కాదు, ప్రకృతిని, సంస్కృతిని ఆరాధించే గొప్ప జాతర. రాజంపేట మండల కేంద్రంలో మహిళలు తంగేడు, గునక, రాగి తంగేడు, ఆకాశ మల్లె, తుమ్మి, ఔష, టేకు, ఎంకాయ పువ్వు, బంతి, చామంతి, మందారం, గులాబీ, గుల్మాష్ వంటి పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడిన మహిళలు, బాలికలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కష్టాలు, సంతోషాలను ప్రతిబింబించే గీతాలతో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు.

# వారు ఇద్దరూ ఒకే పార్టీ ప్రజాప్రతినిధులు

## కానీ వేర్వేరు సమావేశాలు దీనివల్ల కార్యకర్తలకు ఏం సందేశం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20.

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి దూరంగా ఉన్న ప్రస్తుత రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్. బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి తర్వాత హస్తం గూటికి చేరారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిన తర్వాత పోచారం, కాసుల బాలరాజ్ ఒకటయ్యారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఏ సమావేశాలు, ఏ కార్యక్రమాలు జరిగిన వారి ఇద్దరూ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారు. కానీ ఇటీవల తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు అందించడంతో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పై వేటు పడే అవకాశాలు ఉన్నాయన్న నేపథ్యంలో శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆయన అనుచరులతో సమావేశం నిర్వహించారు.అదే సమయానికి కాసులో బాలరాజు నివాసంలో కూడా ఆయన అనుచరులతో సమావేశం నిర్వహించారు. ఇద్దరూ ఒకే పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు అయినప్పటికీ వేరు వేరు సమావేశాలు నిర్వహించడం పట్ల ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏం సందేశం ఇవ్వనున్నారు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి దశాబ్దాల కాలంగా జెండా పట్టుకుని తిరుగుతున్న నాయకులు, కార్యకర్తలు ఉప ఎన్నికల్లో చేయి జారకుండా ముందు జాగ్రత్తగా ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ తన నివాసంలో ఆత్మీయ సమ్మేళనం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో నిర్వహించుకున్నట్లు సమాచారం.. అదే సమయంలో ప్రభుత్వ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా తన నివాసంలో తన వెంట కొన్నేళ్లుగా తిరుగుతున్న నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఇద్దరూ ఒకే పార్టీకి చెందిన వారు అయినప్పటికీ, ప్రత్యేకంగా ఎవరి నివాసంలో వాళ్ళు ఎందుకు కార్యకర్తల సమావేశాలు నిర్వహించుకున్నారు అన్నది ప్రశ్నగా మారింది. ఉప ఎన్నికల నేపథ్యంలో తమ వర్గం చేయి జరకుండా కాంగ్రెస్, మరొకవైపు పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ లో ఉన్నట్లు ఇప్పటికే ప్రకటిస్తున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి ప్రసాద్ కుమార్, పోచారంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది ఉత్కంఠ నెలకొంది.ఒకవేళ అనర్హత వేటు పడితే ఉప ఎన్నికలు జరిగితే తన అనుచరులు తన వెంటనే ఉండాలని ఈ సమావేశం ఉద్దేశం అని తెలుస్తుంది.అయితే ఎమ్మెల్యే పోచారంపై అన్ అర్హత వేటు పడితే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాసుల బాలరాజ్ గూటికి వెళ్లిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

